క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, నాయకులు మన్నె నాగరాజు, సుధాకర్, పాండుగౌడ్, నరేష్ బాబు, బాలాగౌడ్, మహబూబ్‌రెడ్డి తో పాటు తదితరులున్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



సామగ్రిని అందిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండలంలోని గజ్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన శశిధర్ బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తన తండ్రి జ్ఞాపకార్థం సమాజానికి సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నర్సింహరెడ్డి, ఉపాధ్యాయులు విఠల్, హబీబ్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దీప్తి ప్రసన్న, పాఠశాల విద్యకమిటీ చైర్మన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరం పరిశీలన



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఈ కేంద్రానికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, టీఆర్‌ఎస్ నాయకులు చంద్ర కొండల్‌రెడ్డి, మెట్టు యాదగిరి పాతూరు సిద్ధ రాములు, డాక్టర్ శ్రావణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛోత్సవ్ మాషల్ మార్చ్-2023 ర్యాలీని చైర్మన్ చంద్రపాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కిశోర్, సమీయొద్దీన్, లక్ష్మీనారాయణగౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఓమర్, మున్సిపల్ కమిషనర్ జానకిరాం సాగర్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని జప్తి శివునూర్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ అధికారులు జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. గ్రామ సర్పంచ్ షరీఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకరోజు ముందే గ్రామంలో దండోరా వేయించడంతో కాపరులు గొర్రెలు, మేకలకు మందులు వేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జీవన్ ప్రతాప్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో వీడ్కోలు కార్యక్రమాలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. కృష్ణవేణి పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదోతరరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

కామారంలో ఎమ్మెల్యే పర్యటన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కామారం గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రానున్నారని సర్పంచ్ పూలపల్లి యాదగిరి తెలిపారు.

లాభాల్లో మహ్మద్‌నగర్ సొసైటీ

కౌడిపల్లిలో సొసైటీ వార్షిక మహాసభలో చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ సొసైటీ లాభాల బాటలో నడుస్తుందని సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కౌడిపల్లిలోని మహ్మద్‌నగర్ సొసైటీ కార్యాలయం వద్ద 2022 – 23 వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహ్మద్‌నగర్ సొసైటీలో 1,251మంది రైతులకు రూ 10.48కోట్లు పంట రుణాలు ఇచ్చామన్నారు. ఇందులో 86 మంది రైతులు డిఫాల్టర్లుగా ఉన్నారని చెప్పారు. వీరినుంచి రూ. 78 లక్షలు రికవరీ చేయాల్సి ఉందన్నారు. దీర్ఘకాలిక రుణాల్లో 96 మంది రైతులకు రూ. 1.02కోట్లు ఇచ్చామని, 26 మంది రైతులు రెగ్యులర్‌గా బకాయిలు చెల్లిస్తున్నారని76 మంది డిఫాల్టర్లు అయ్యారని వివరించారు. వీరినుంచి రూ 1.45 కోట్లు రికవరి చేయాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా 2013 సంవత్సరం నుంచి 2023 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో సొసైటీ ద్వారా వరిధాన్యం కొనుగొలు కేంద్రాలు చేయగా, రూ 2.69కోట్లు కమీషన్ రావాల్సి ఉందని సూచించారు. ఇందులో ఇప్పటివరకు రూ 1.42కోట్లు కమిషన్ వచ్చిందని మరో రూ 1.24కోట్లు కమీషన్ రావాల్సి ఉందన్నారు. సొసైటీకి సంబంధించి రూ. 78లక్షలు డీసీసీబీలో డిపాజిట్ చేశామన్నారు. డిపాజిట్ డబ్బులతో మహ్మద్‌నగర్‌గేట్ వద్ద సొసైటీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మరో రూ. 10లక్షలు సేవింగ్స్ డిపాజిట్స్ ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది సొసైటీ లావాదేవిలు ఆడిట్ జరగగా... ఈఏడాది లావాదేవిలకు సంబంధించి ఆడిట్ జరుగుతుందన్నారు. రైతులు నాయకులు సహకారంతో మహ్మద్‌నగర్ సొసైటీ సుమారుగా రూ. 99లక్షలతో లాభాలబాటలో కొనసాగుతుందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్లకు అప్పగించడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలు క్రమం తప్పకుండా చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వరిధాన్యం కొనుగోలు సందర్భంగా లారీలు త్వరగా వచ్చేలా చూడాలని, రైతుల పైన ట్రాన్స్‌పోర్ట్ భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, సొసైటీ సీఈఓ దుర్గాగౌడ్, డీజీఎం సతీష్‌రెడ్డి, డీసీసీబీ మేనేజర్ ప్రద్యుమ్నరెడ్డి, డైరెక్టర్లు రాయగిరి, నర్సింలు, మల్లేశం, రామయ్య, నాగ్సాన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, దూద్యనాయక్, వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కౌడిపల్లి తైబజార్ వేలం రూ. 6.15లక్షలు



కౌడిపల్లిలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ రూ. 6.15లక్షలు వేలంలో గ్రామానికి చెందిన కృష్ణ దక్కించుకున్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి, ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకటేశం ఆధ్వర్యంలో తైబజార్ వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన 16 మంది రూ. 10వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు. కాగా గ్రామానికి చెందిన బర్ల కృష్ణ రూ. 6.15లక్షలకు తైబజార్‌ను వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రం శ్రీనివాస్‌గౌడ్, కారోబార్ ఎల్లం, గ్రామస్తులు పాషా, శేఖర్‌గౌడ్, బాబు, మల్లేశం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం వాయిదా

నర్సాపూర్: పట్టణంలో తైబజార్ వసూలు కోసం వేలం వేయగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున వాయిదా వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ అధ్యక్షతన బుధవారం తైబజార్ వసూలు వేలం వేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని మరోమారు వేలం వేస్తామని ఆయన చెప్పారు.

రంగంపేట తైబజార్ వేలం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట తైబజార్ వేలం బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామానికి చెందిన బొద్దుల జోగయ్య రూ.2 లక్షల 5 వేల 600కు వేలంపాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, కారోబార్ దశరథ్, పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని సామ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బట్టు తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా శ్రావణి, ఉపాధ్యాయులుగా హారిక, మధురిమ, స్వప్న వ్యవహరించారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులను ఉపాధ్యాయులు నవీన్, సంతోష్‌లు అభినందించారు.

పరామర్శ



బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేట గ్రామాన్ని ఎమ్మెల్యే రఘునందన్ రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇబ్రహీంపూర్‌లో నివాస పూరి గుడిసె దగ్ధమైన స్వామిని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోస్టాఫీస్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు రఘువీర్, బాలచందర్, మండలా అధ్యక్షుడు భూపాల్, సంతోష్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, బూత్ కమిటీ బాధ్యులు నర్సింలు, మల్లేశ్, రమేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రంగోత్సవ్ పెయింటింగ్‌లో ప్రతిభ



బహుమతులు పొందిన విద్యార్థులతో హెచ్‌ఎం వెంకటస్వామి

మనోహరాబాద్(తూప్రాన్): రంగోత్సవ్ ముంబాయి సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ పెయింటింగ్ ఆన్‌లైన్ పోటీల్లో మనోహరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 9 మంది బహుమతులను పొందినట్లు హెచ్‌ఎం వెంకటస్వామి బుధవారం తెలిపారు. ఈ మేరకు చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



పాపన్నపేట(మెదక్): పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

పాపన్నపేట(మెదక్): ఆరోగ్యానికి పోషకాహారం మూలమని ఐసీడీఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. బుధవారం పోషణ పక్వాడలో భాగంగా పాపన్నపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద గర్భిణులు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, గుడ్లు, పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో టీచర్లు లక్ష్మి, శ్రీదేవి, శివరాణి, పుష్పలత, బసమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రిలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కస్తూర్బ పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏకాగ్రత విజయానికి సోపానం

అపోలో వైద్య విజ్ఞాన సంస్థ విభాగాధిపతి



మాట్లాడుతున్న డాక్టర్ జగదీశ్

నర్సాపూర్ రూరల్: ఏకాగ్రత విజయానికి సోపానమని అపోలో వైద్య విజ్ఞాన సంస్థ డెవలప్‌మెంటల్ హెల్త్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ జగదీశ్ అన్నారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో మండలంలోని కాగజ్ మద్దూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ప్రత్యేక మోటివేషన్ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రద్ధతో చదివితే జీవితంలో గెలుపు సాధ్యమన్నారు. పరీక్షల సమయంలో చదవడంతో పాటు చదివిన అంశాన్ని రాయడాన్ని అభ్యసించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతీ సబ్జెక్టులో అధిక మార్కులు వచ్చేందుకు కృషి చేయాలని, అభిరుచి ఉన్న రంగంలో ఉన్నత విద్య అభ్యసించాలని చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకుడు డాక్టర్ ఆర్. సూర్యప్రకాశ్ రావు, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, యూసుఫ్ షరీఫ్, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్, సురేశ్, అప్పల నాయుడు, కవిత, నర్సింహులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో పరీక్షలకు సిద్ధం కావాలి

కొల్చారం(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. బుధవారం మొత్తం శెట్టిపల్లి ఉన్నత పాఠశాల సందర్శించిన ఆయన పదవ తరగతి విద్యార్థుల వార్షిక ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతీ విద్యార్థి ఏ గ్రేడ్ సాధించేలా పక్క ప్రణాళికతో చదవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రతీ ప్రశ్నను క్షుణ్ణంగా చదివి అవసరమైన జవాబును రాసినప్పుడే మంచి మార్కులు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీ కెమెరాల ఏర్పాటు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ పరిశీలించారు. బుధవారం జంగరాయి గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలను ప్రారంభించి, పనితీరును పరిశీలించారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

◆ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



చిన్నశంకరంపేట(మెదక్): సైబర్ నేరాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బాలికల సంరక్షణ అధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బాలికలకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులతో సోషల్ మీడియాలో ఎలాంటి చాట్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారం అందించొద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ లక్ష్మణ్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ 'సస్పెండ్ చేసే అధికారం ప్రధాన కార్యదర్శికి లేదు'

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్‌ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసే అధికారం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్‌కు లేదని మండలంలోని పిల్లుట్ల బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు మాట్లాడితే తనపై కక్షకట్టి సస్పెండ్ చేసినట్లు చెప్పారన్నారు. తనను సస్పెండ్ చేసే అధికారం జిల్లా అధ్యక్షుడికి ఉంటుందన్నారు.

◆ పాఠశాలలో ప్రపంచ నీటి వారోత్సవాలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నీటి వారోత్సవాలను ఐటీసీ – ఎంఎస్‌కే వాష్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుమతులను సర్పంచ్ మల్లేశ్‌తో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటిని ఒడిసి పట్టుకోవాలని, నీటిని వృథా చేయరాదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యం, ఐటీసీ ప్రతినిధులు కళ్యాణ్ (ఏపీఓ), శాంతి వర్ధన్(పీఈ), మహేశ్(హెచ్‌ఈ) ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్‌జోన్: పట్టుదల ఉంటే చిరు వ్యాపారంతోనే బడా పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సలహాలు, సూచనలు, శిక్షణ కోసం పరిశ్రమల శాఖను సంప్రదించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. మీరు తయారు చేసే చిన్న చిన్న వస్తువులను మంజీరా మార్కెటింగ్ గ్రూపు ద్వారా విక్రయ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ చాంబర్స్ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, కళాశాల ప్రిన్సిపాల్ గణపతి, డిప్యూటీ డైరెక్టర్ రాకేష్‌సింగ్ నేతృత్వంలో శిక్షణ తరగతులు కొనసాగాయి.

నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం



దీక్షలో ఏబీవీపీ నాయకులు

మెదక్‌జోన్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసిందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణం టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను సస్పెండ్ చేసి సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి కుంభకోణం వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న ఏబీవీపీ నాయకులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, ప్రశాంత్, నరేశ్, మనోజ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ సక్రమంగా లేదు

మండల ప్రత్యేకాధికారి, ఏపీడీ భీమయ్య



కార్యదర్శి రవిశంకర్‌తో కలసి నర్సరీని పరిశీలిస్తున్న భీమయ్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీల నిర్వహణ తూతూ మంత్రంగా కొనసాగుతుందని, నర్సరీలను సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి, ఏపీడీ భీమయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్, సామ్లాతండా, అంతారం గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, సోమక్కపేట్ ఉన్నత పాఠశాల, క్రీడా ప్రాంగణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ భీమయ్య మాట్లాడుతూ.. మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో నర్సరీ నిర్వహణ సక్రమంగా లేదని, కనీసం షేడ్ నెట్ సైతం ఏర్పాటు చేయలేదన్నారు. అదేవిధంగా సామ్లా తండాలో నర్సరీకి చిరిగిన షేడ్‌నెట్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమో నిర్వాహకులకే తెలియాలన్నారు. మరో 24 గంటల్లో నర్సరీల నిర్వహణ సక్రమంగా లేకపోతే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. అదేవిధంగా సోమక్కపేట్ ఉన్నత పాఠశాలలో రికార్డులు పరిశీలించి, విద్యార్థులతో విద్యాబోధన, స్నాక్స్, పరీక్షల ప్రత్యేక తరగతుల గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ భగవంత్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు రవిశంకర్, మనోహరి, తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ చేయకుంటే ఊరుకోం'



వెల్దుర్తి అంబేడ్కర్ చౌరస్తాలో వర్గీకరణకు అనుకూలంగా నినదిస్తున్న నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎస్సీ వర్గీకరణ చేయకుంటే ఊరుకోమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రణీత్, సీనియర్ నాయకుడు యాదగిరి హెచ్చరించారు. మందకృష్ణ పిలుపు మేరకు చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర బుధవారం మండల కేంద్రం వెల్దుర్తికి చేరుకుంది. బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీజేపీకి కేంద్రంలో సంపూర్ణ మెజారిటీ ఉన్నా.. వర్గీకరణ చేయకుండా నమ్మక ద్రోహం చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వంద రోజుల్లోనే చట్టం తెస్తామని మాట ఇచ్చిన బీజేపీ తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి మోసం చేసిందని అన్నారు. బీజేపీ నేతలకు నిజాయితీ ఉంటే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఏప్రిల్ 4న హైదరాబాద్‌ను ముట్టడిస్తామన్నారు. సంగ్రామయాత్రలో భాగంగా రాష్ట్రంలోని అన్నిగ్రామాల్లో పర్యటించి దళితుల్ని చైతన్యపరుస్తూ ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులతో పాటు కొమ్ము శేఖులు, భూమయ్య, వెంకటేశం, పద్మారావ్, ఎర్ర స్వామి, దశరథ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ విద్యార్థి శ్రద్ధగా చదువుకుంటూ చదువులో రాణించాలని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎం రమేశ్ అన్నారు. బుధవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ... చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ నర్సింలు, వార్డు సభ్యులు పోచాగౌడ్, కొండల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



కౌడిపల్లి(నర్సాపూర్): ముస్తాబైన అభయ సీతారామాలయం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కేంద్రం కౌడిపల్లిలోని శ్రీఅభయ సీతారామాలయం 30వ వార్షికోత్సవాలు, శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 30న శ్రీ సీతారామచంద్రస్వామికి అభిషేకం, గణపతిపూజ, అనంతరం కల్యాణం నిర్వహిస్తామని అన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని సీతారాంపూర్‌లో గురువారం సీతారాముల కల్యాణం నిర్వహించినందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం సీతారాముల కల్యాణంతో పాటు మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం బండ్ల ఊరేగింపుతో భజన కార్యక్రమాలు, శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, శనివారం శ్రీరామ వాహనం, శ్రీ చండీ సప్తశతి వాహనం, పూర్ణాహుతి నిర్వహిస్తారు.

శివ్వంపేట(నర్సాపూర్): శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామ కల్యాణ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శివ్వంపేటలోని కోదండరామస్వామి ఆలయం వద్ద, సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో గురువారం నిర్వహించే సీతారామ కల్యాణానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవానికి చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అనంతపద్మానాభస్వామి గుట్టపై సీతారాముల కల్యాణం నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ మహరాజ్ తెలిపారు.

కొల్చారం(నర్సాపూర్): శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. కిష్టాపూర్‌లోని రామాలయం, రంగంపేట, చిన్నఘనాపూర్, సంగాయిపేటలోని హనుమాన్ దేవాలయాలను అందంగా అలంకరించారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, నాయకులు మన్నె నాగరాజు, సుధాకర్, పాండుగౌడ్, నరేష్ బాబు, బాలాగౌడ్, మహబూబ్‌రెడ్డి తో పాటు తదితరులున్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



సామగ్రిని అందిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండలంలోని గజ్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన శశిధర్ బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తన తండ్రి జ్ఞాపకార్థం సమాజానికి సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం నర్సింహరెడ్డి, ఉపాధ్యాయులు విఠల్, హబీబ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దీప్తి ప్రసన్న, పాఠశాల విద్యకమిటీ చైర్మన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరం పరిశీలన



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఈ కేంద్రానికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, టీఆర్ఎస్ నాయకులు చంద్ర కొండల్‌రెడ్డి, మెట్టు యాదగిరి పాతూరు సిద్ధ రాములు, డాక్టర్ శ్రావణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛోత్సవ్ మాషల్ మార్చ్-2023 ర్యాలీని చైర్మన్ చంద్రపాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కిశోర్, సమీయొద్దీన్, లక్ష్మీనారాయణగౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఓమర్, మున్సిపల్ కమిషనర్ జానకిరాం సాగర్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని జప్తి శివనూర్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ అధికారులు జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. గ్రామ సర్పంచ్ షరీఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకరోజు ముందే గ్రామంలో దండోరా వేయించడంతో కాపరులు గొర్రెలు, మేకలకు మందులు వేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జీవన్ ప్రతాప్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో వీడ్కోలు కార్యక్రమాలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. కృష్ణవేణి పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదోతరరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

కామారంలో ఎమ్మెల్యే పర్యటన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కామారం గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రానున్నారని సర్పంచ్ పూలపల్లి యాదగిరి తెలిపారు.

లాభాల్లో మహ్మద్‌నగర్ సొసైటీ

కొడిపల్లిలో సొసైటీ వార్షిక మహాసభలో చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ సొసైటీ లాభాల బాటలో నడుస్తుందని సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కౌడిపల్లిలోని మహ్మద్‌నగర్ సొసైటీ కార్యాలయం వద్ద 2022 – 23 వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహ్మద్‌నగర్ సొసైటీలో 1,251మంది రైతులకు రూ 10.48కోట్లు పంట రుణాలు ఇచ్చామన్నారు. ఇందులో 86 మంది రైతులు డిఫాల్టర్లుగా ఉన్నారని చెప్పారు. వీరినుంచి రూ. 78 లక్షలు రికవరీ చేయాల్సి ఉందన్నారు. దీర్ఘకాలిక రుణాల్లో 96 మంది రైతులకు రూ. 1.02కోట్లు ఇచ్చామని, 26 మంది రైతులు రెగ్యులర్‌గా బకాయిలు చెల్లిస్తున్నారని76 మంది డిఫాల్టర్లు అయ్యారని వివరించారు. వీరినుంచి రూ 1.45 రేట్లు రికవరి చేయాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా 2013 సంవత్సరం నుంచి 2023 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో సొసైటీ ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు చేయగా, రూ 2.69కోట్లు కమీషన్ రావాల్సి ఉందని సూచించారు. ఇందులో ఇప్పటివరకు రూ 1.42కోట్లు కమిషన్ వచ్చిందని మరో రూ 1.24కోట్లు కమీషన్ రావాల్సి ఉందన్నారు. సొసైటీకి సంబంధించి రూ. 78లక్షలు డీసీసీబీలో డిపాజిట్ చేశామన్నారు. డిపాజిట్ డబ్బులతో మహ్మద్‌నగర్‌గేట్ వద్ద సొసైటీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మరో రూ. 10లక్షలు సేవింగ్స్ డిపాజిట్స్ ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది సొసైటీ లావాదేవిలు ఆడిట్ జరగగా... ఈఏడాది లావాదేవిలకు సంబంధించి ఆడిట్ జరుగుతుందన్నారు. రైతులు నాయకులు సహకారంతో మహ్మద్‌నగర్ సొసైటీ సుమారుగా రూ. 99లక్షలతో లాభాలబాటలో కొనసాగుతుందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్లకు అప్పగించడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలు క్రమం తప్పకుండా చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వరిధాన్యం కొనుగోలు సందర్భంగా లారీలు త్వరగా వచ్చేలా చూడాలని, రైతుల పైన ట్రాన్స్‌పోర్ట్ భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, సొసైటీ సీఈఓ దుర్గాగౌడ్, డీజీఎం సతీష్‌రెడ్డి, డీసీసీబీ మేనేజర్ ప్రద్యుమ్నరెడ్డి, డైరెక్టర్లు రాయగిరి, నర్సింలు, మల్లేశం, రామయ్య, నాగ్సాన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, దూద్యానాయక్, వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కౌడిపల్లి తైబజార్ వేలం రూ. 6.15లక్షలు



కౌడిపల్లిలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ రూ. 6.15లక్షలు వేలంలో గ్రామానికి చెందిన కృష్ణ దక్కించుకున్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి, ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకటేశం ఆధ్వర్యంలో తైబజార్ వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన 16 మంది రూ. 10వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు. కాగా గ్రామానికి చెందిన బర్ల కృష్ణ రూ. 6.15లక్షలకు తైబజార్‌ను వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రం శ్రీనివాస్‌గౌడ్, కారోబార్ ఎల్లం, గ్రామస్తులు పాషా, శేఖర్‌గౌడ్, బాబు, మల్లేశం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం వాయిదా

నర్సాపూర్: పట్టణంలో తైబజార్ వసూలు కోసం వేలం వేయగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున వాయిదా వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతన బుధవారం తైబజార్ వసూలు వేలం వేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని మరోమారు వేలం వేస్తామని ఆయన చెప్పారు.

రంగంపేట తైబజార్ వేలం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట తైబజార్ వేలం బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామానికి చెందిన బొద్దుల జోగయ్య రూ.2 లక్షల 5 వేల 600కు వేలంపాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, కారోబార్ దశరథ్, పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని సామ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బట్టు తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా శ్రావణి, ఉపాధ్యాయులుగా హారిక, మధురిమ, స్వప్న వ్యవహరించారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులను ఉపాధ్యాయులు నవీన్, సంతోష్‌లు అభినందించారు.

పరామర్శ



బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేట గ్రామాన్ని ఎమ్మెల్యే రఘునందన్ రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇబ్రహీంపూర్‌లో నివాస పూరి గుడిసె దగ్ధమైన స్వామిని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోస్టాఫీస్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు రఘువీర్, బాలచందర్, మండలా అధ్యక్షుడు భూపాల్, సంతోష్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, బూత్ కమిటీ బాధ్యులు నర్సింలు, మల్లేశ్, రమేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



పాపన్నపేట(మెదక్): పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

పాపన్నపేట(మెదక్): ఆరోగ్యానికి పోషకాహారం మూలమని ఐసీడీఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. బుధవారం పోషణ పక్వాడలో భాగంగా పాపన్నపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద గర్భిణులు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, గుడ్లు, పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో టీచర్లు లక్ష్మి, శ్రీదేవి, శివరాణి, పుష్పలత, బసమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రిలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కస్తూర్బ పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏకాగ్రత విజయానికి సోపానం

అపోలో వైద్య విజ్ఞాన సంస్థ విభాగాధిపతి



మాట్లాడుతున్న డాక్టర్ జగదీశ్

నర్సాపూర్ రూరల్: ఏకాగ్రత విజయానికి సోపానమని అపోలో వైద్య విజ్ఞాన సంస్థ డెవలప్‌మెంటల్ హెల్త్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ జగదీశ్ అన్నారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో మండలంలోని కాగజ్ మద్దూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ప్రత్యేక మోటివేషన్ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రద్ధతో చదివితే జీవితంలో గెలుపు సాధ్యమన్నారు. పరీక్షల సమయంలో చదవడంతో పాటు చదివిన అంశాన్ని రాయడాన్ని అభ్యసించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతీ సబ్జెక్టులో అధిక మార్కులు వచ్చేందుకు కృషి చేయాలని, అభిరుచి ఉన్న రంగంలో ఉన్నత విద్య అభ్యసించాలని చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకుడు డాక్టర్ ఆర్. సూర్య ప్రకాశ్ రావు, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, యూసుఫ్ షరీఫ్, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్, సురేశ్, అప్పల నాయుడు, కవిత, నర్సింహులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో పరీక్షలకు సిద్ధం కావాలి

కొల్చారం(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. బుధవారం మొత్తం శెట్టిపల్లి ఉన్నత పాఠశాల సందర్శించిన ఆయన పదవ తరగతి విద్యార్థుల వార్షిక ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతీ విద్యార్థి ఏ గ్రేడ్ సాధించేలా పక్క ప్రణాళికతో చదవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రతీ ప్రశ్నను క్షుణ్ణంగా చదివి అవసరమైన జవాబును రాసినప్పుడే మంచి మార్కులు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగోత్సవ్ పెయింటింగ్‌లో ప్రతిభ



బహుమతులు పొందిన విద్యార్థులతో హెచ్ఎం వెంకటస్వామి

మనోహరాబాద్(తూప్రాన్): రంగోత్సవ్ ముంబాయి సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ పెయింటింగ్ ఆన్‌లైన్ పోటీల్లో మనోహరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 9 మంది బహుమతులను పొందినట్లు హెచ్‌ఎం వెంకటస్వామి బుధవారం తెలిపారు. ఈ మేరకు చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీ కెమెరాల ఏర్పాటు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ సుభాష్‌గౌడ్ పరిశీలించారు. బుధవారం జంగరాయి గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలను ప్రారంభించి, పనితీరును పరిశీలించారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

◆ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



చిన్నశంకరంపేట(మెదక్): సైబర్ నేరాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బాలికల సంరక్షణ అధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బాలికలకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులతో సోషల్ మీడియాలో ఎలాంటి చాట్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారం అందించొద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణ్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ 'సస్పెండ్ చేసే అధికారం ప్రధాన కార్యదర్శికి లేదు'

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసే అధికారం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్‌కు లేదని మండలంలోని పిల్లుట్ల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు మాట్లాడితే తనపై కక్షకట్టి సస్పెండ్ చేసినట్లు చెప్పారన్నారు. తనను సస్పెండ్ చేసే అధికారం జిల్లా అధ్యక్షుడికి ఉంటుందన్నారు.

◆ పాఠశాలలో ప్రపంచ నీటి వారోత్సవాలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నీటి వారోత్సవాలను ఐటీసీ – ఎంఎస్‌కే వాష్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుమతులను సర్పంచ్ మల్లేశ్‌తో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటిని ఒడిసి పట్టుకోవాలని, నీటిని వృథా చేయరాదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యం, ఐటీసీ ప్రతినిధులు కళ్యాణ్ (ఏపీఓ), శాంతి వర్ధన్(పీఈ), మహేశ్(హెచ్ఈ) ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్‌జోన్: పట్టుదల ఉంటే చిరు వ్యాపారంతోనే బడా పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సలహాలు, సూచనలు, శిక్షణ కోసం పరిశ్రమల శాఖను సంప్రదించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. మీరు తయారు చేసే చిన్న చిన్న వస్తువులను మంజీరా మార్కెటింగ్ గ్రూపు ద్వారా విక్రయ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ చాంబర్స్ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, కళాశాల ప్రిన్సిపాల్ గణపతి, డిప్యూటీ డైరెక్టర్ రాకేష్‌సింగ్ నేతృత్వంలో శిక్షణ తరగతులు కొనసాగాయి.

నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం



దీక్షలో ఏబీవీపీ నాయకులు

మెదక్‌జోన్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసిందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణం టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను సస్పెండ్ చేసి సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి కుంభకోణం వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న ఏబీవీపీ నాయకులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, ప్రశాంత్, నరేశ్, మనోజ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ సక్రమంగా లేదు

మండల ప్రత్యేకాధికారి, ఏపీడీ భీమయ్య



కార్యదర్శి రవిశంకర్‌తో కలసి నర్సరీని పరిశీలిస్తున్న భీమయ్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీల నిర్వహణ తూతూ మంత్రంగా కొనసాగుతుందని, నర్సరీలను సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి, ఏపీడీ భీమయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్, సామ్లాతండా, అంతారం గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, సోమక్కపేట్ ఉన్నత పాఠశాల, క్రీడా ప్రాంగణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ భీమయ్య మాట్లాడుతూ.. మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో నర్సరీ నిర్వహణ సక్రమంగా లేదని, కనీసం షేడ్ నెట్ సైతం ఏర్పాటు చేయలేదన్నారు. అదేవిధంగా సామ్లా తండాలో నర్సరీకి చిరిగిన షేడ్‌నెట్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమో నిర్వాహకులకే తెలియాలన్నారు. మరో 24 గంటల్లో నర్సరీల నిర్వహణ సక్రమంగా లేకపోతే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. అదేవిధంగా సోమక్కపేట్ ఉన్నత పాఠశాలలో రికార్డులు పరిశీలించి, విద్యార్థులతో విద్యాబోధన, స్నాక్స్, పరీక్షల ప్రత్యేక తరగతుల గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ భగవంత్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు రవిశంకర్, మనోచారి, తదితరలు పాల్గొన్నారు.

'వర్గీకరణ చేయకుంటే ఊరుకోం'



వెల్దుర్తి అంబేడ్కర్ చౌరస్తాలో వర్గీకరణకు అనుకూలంగా నినదిస్తున్న నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎస్సీ వర్గీకరణ చేయకుంటే ఊరుకోమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రణీత్, సీనియర్ నాయకుడు యాదగిరి హెచ్చరించారు. మందకృష్ణ పిలుపు మేరకు చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర బుధవారం మండల కేంద్రం వెల్దుర్తికి చేరుకుంది. బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీజేపీకి కేంద్రంలో సంపూర్ణ మెజారిటీ ఉన్నా.. వర్గీకరణ చేయకుండా నమ్మక ద్రోహం చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వంద రోజుల్లోనే చట్టం తెస్తామని మాట ఇచ్చిన బీజేపీ తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి మోసం చేసిందని అన్నారు. బీజేపీ నేతలకు నిజాయితీ ఉంటే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఏప్రిల్ 4న హైదరాబాద్‌ను ముట్టడిస్తామన్నారు. సంగ్రామయాత్రలో భాగంగా రాష్ట్రంలోని అన్నిగ్రామాల్లో పర్యటించి దళితుల్ని చైతన్యపరుస్తూ ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులతో పాటు కొమ్ము శేఖులు, భూమయ్య, వెంకటేశం, పద్మారావ్, ఎర్ర స్వామి, దశరథ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ విద్యార్థి శ్రద్ధగా చదువుకుంటూ చదువులో రాణించాలని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, హెచ్ఎం రమేశ్ అన్నారు. బుధవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ... చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నర్సింలు, వార్డు సభ్యులు పోచాగౌడ్, కొండల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



కౌడిపల్లి(నర్సాపూర్): ముస్తాబైన అభయ సీతారామాలయం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కేంద్రం కౌడిపల్లిలోని శ్రీఅభయ సీతారామాలయం 30వ వార్షికోత్సవాలు, శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 30న శ్రీ సీతారామచంద్రస్వామికి అభిషేకం, గణపతిపూజ, అనంతరం కల్యాణం నిర్వహిస్తామని అన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని సీతారాంపూర్‌లో గురువారం సీతారాముల కల్యాణం నిర్వహించినందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం సీతారాముల కల్యాణంతో పాటు మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం బండ్ల ఊరేగింపుతో భజన కార్యక్రమాలు, శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, శనివారం శ్రీరామ వాహనం, శ్రీ చండీ సప్తశతి వాహనం, పూర్ణాహుతి నిర్వహిస్తారు.

శివ్వంపేట(నర్సాపూర్): శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామ కల్యాణ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శివ్వంపేటలోని కోదండరామస్వామి ఆలయం వద్ద, సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో గురువారం నిర్వహించే సీతారామ కల్యాణానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవానికి చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అనంతపద్మానాభస్వామి గుట్టపై సీతారాముల కల్యాణం నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ మహరాజ్ తెలిపారు.

కొల్చారం(నర్సాపూర్): శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. కిష్టాపూర్‌లోని రామాలయం, రంగంపేట, చిన్నఘనాపూర్, సంగాయిపేటలోని హనుమాన్ దేవాలయాలను అందంగా అలంకరించారు.